


ట్రైలర్‌తో అదరగొట్టిన... ఊరుపేరు భైరవకోన !

RNI NO :Title-Code :-TELTEL02102


# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
వార్త KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, శుక్రవారం 19-1 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 120 పేజీలు : 4 వెల : 5-00




## హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

మరింత కఠినంగా రూల్స్ అమలు
అడ్డదిడ్డంగా పార్క్ చేస్తే అంతే సంగతులు

## గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతితో ఉద్రిక్తత

- పోటాపోటీగా కార్యక్రమాలతో టెన్షన్

-టిడిపి నేతల తీరుపై కొడాలి ఆగ్రహం



## పారిశ్రామిక రంగానికి మెరుగైన విద్యుత్

- నిరంతర కృషితో పారిశ్రామిక పునరుద్ధరణ

-దావోస్ వేదికగా కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

వివరాలు 2లో



## రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

- పంటలకు అనుగుణంగా స్టాక్ చేర్చాలి
- గ్రామస్థాయి ప్రణాళికతో ముందుకు వెళ్లాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జనవరి18 **జర్నలిస్ట్ వార్త** రైతులకుకావలసినటువంటి అన్ని రకాల ఎరువులను సిద్ధంగా పెట్టడమే కాకుండా, గ్రామస్థాయి వరకు చేర్చే ప్రణాళికతో సంసిద్ధంగా ఉండాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో, అగ్రికల్చర్ సంచాలకులు బి. గోపి, ఏం.డి మార్క్‌ఫెడ్ సి.హెచ్. సత్యనారాయణ, ఏం.డి ఆగ్రోస్ కె .రాములు , ఏం.డి టెస్కాబ్ ఎన్. మురిలిధర్ , ఇతర డిపార్టుమెంట్



అధికారులు ఎరువుల కంపెనిలతో యాసంగి ఎరువుల లభ్యత మరియు సరఫరా పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నోడల్ ఏజెన్సీ,

## విమానయాన రంగంలో అవకాశాలు

30కోట్ల మందిని విమానయనాన్నికి చేరువ చేసే లక్ష్యం
వింగ్స్ ఇండియాతో దేశ పౌరవిమానయాన ఘనత
కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి






హైదరాబాద్,జనవరి18 **జర్నలిస్ట్ వార్త** ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలో దేశం ముందుకు దూసుకుని పోతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. వింగ్స్ ఇండియా 2024 కార్యక్రమంతో ప్రపంచస్థాయిలో దేశ పౌరవిమానయాన ఘనత చాటి చెప్పొచ్చని ఆయన అన్నారు.గురువారం బేగంపేట్ ఏయిర్ పోర్ట్ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించే... వింగ్స్ ఇండియా 2024, గ్లోబల్ ఏవియేషన్ సమ్మిట్ ను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు.

- మిగతా 2లో పేజిలో




## ఆరు నెల్లో కాంగ్రెస్‌పై ప్రజా తిరుగుబాటు

ఆదానీని దొంగ అంటూనే అలయ్ బలయ్
పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి
ఎమ్మెల్సీలకు కెటిఆర్ పిలుపు

## గజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర

కాంగ్రెస్, బిజెపిలు పోటీపోటీగా కుట్రలు
అయినా ప్రజలు కెసిఆర్ వెంటే నడిచారు
గజ్వేల్ బిఆర్ఎస్ కృతజ్ఞతా సభలో హరీష్ రావు





**గజ్వేల్,జనవరి18 జర్నలిస్ట్ వార్త**

: మొన్నటి ఎన్నికల్లో గజ్వేల్‌లో కేసీఆర్‌ను ఓడించేందుకు రెండు జాతీయ పార్టీలు కూడబలుక్కుని పని చేశాయని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కులాలు, మతాలు చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. అయినా కూడా ఎంతో అద్భుతంగా పని చేసి కేసీఆర్ గెలుపు కోసం కృషి చేశారన్నారు.ఈ విజయం బీఆర్ఎస్ కార్యకర్తలదేనని అన్నారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఈ విజయం కార్యకర్తలదేనని.. అందరి కష్టమన్నారు. శ్రేణులకు కృతజ్ఞతలు చెప్పేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభ గురువారం జరిగింది. కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేతపై 154 నామినేషన్లు వేశారని.. అనేక కుట్రలు.. విత్ డ్రా తర్వాత 47 నామినేషన్లు మిగిలాయన్నారు. నాలుగు మిషన్ల ఏర్పాటుతో కొందరు గందరగోళానికి గురయ్యారన్నారు. కారు గుర్తుకు పడాల్సిన ఓట్లు వేరే గుర్తులకు పడ్డాయన్నారు. ఇన్ని కుట్రలు జరిగినా కేసీఆర్ 45వేల మెజారిటీతో గెలిపించి.. మూడోసారి గెలుపు అందించారన్నారు. గజ్వేల్ ప్రజలందరికీ కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. గజ్వేల్ అభివృద్ధి ఎంతో జరిగిందని.. మొన్న జరిగిన అసెంబ్లీలో గజ్వేల్‌పై అక్కసు కాంగ్రెస్ వెళ్లగక్కిందని విమర్శించారు. కేసీఆర్ ఇక్కడికి వచ్చాక తాగు, సాగునీటి సమస్య లేదన్నారు. కేసులు తగ్గాయని.. కుట్రలు తగ్గాయన్నారు. గత చరిత్రను బీఆర్ఎస్ తిరగరాసిందన్నారు. ఒక్కనాడు కాంగ్రెస్ నాయకులపై కేసుకు పెట్టలేదన్నారు. గజ్వేల్ ఎలా బాగు చేయాలి అని

# రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు

- ఇదే తన స్వప్నమన్న సిఎం రేవంత్
-దావోస్ సదస్సులో మాట్లాడిన సిఎం
-టాటా గ్రూపుతో స్కిల్ సెంటర్లపై ఒప్పందం





**హైదరాబాద్,జనవరి18 జర్నలిస్ట్ వార్త**

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండడవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూప్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఇప్పటికే వివిధ రంగాల్లో విస్తరించిన టాటా గ్రూప్ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలపై చర్చించారు.
టీ రంగంలో టాటా కన్స్టలెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ లోని అతి పెద్ద ఐటీ కంపెనీలలో ఒకటి.

- మిగతా 2లో పేజిలో

# రైతులలకు కార్పొరేట్ తరహాలో లాభాలు

(మొదటి పేజి (తరువాయి)



ఇందులో 80 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. రాబోయే కొన్నేళ్లలో టీసీఎస్ మరింత వృద్ధి చెందనుంది. టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఇప్పటికే గ్లోబల్ డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో పలు ప్రాజెక్టులు చేపట్టింది. బోయింగ్, సికోర్స్ కీ, జిఇ, లాక్‌హీడ్ మార్టిన్ వంటి కంపెనీలతో కలిసి పెట్టుబడులు పెట్టింది. ఃూష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ కొత్త ప్రాజెక్టు చేపడుతోంది. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్నితగ్గించే బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తుంది. కొత్త కోర్సులకు పెట్టుబడులు పెడుతుంది. టాటా గ్రూప్ కు చెందిన ఎయిర్ ఇండియా విస్తరణలోనూ హైదరాబాద్ ను ట్రాన్సిట్ హబ్ గా ఎంచుకోనుంది. హైదరాబాద్ నుంచి డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల కనెక్టివిటీని పెంచనుంది. తెలంగాణ అభివృద్ధికి టాటా గ్రూప్ కీలకమైన భాగస్వామ్యం అందిస్తోందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. వివిధ రంగాలలో పెట్టబడులు పెడుతున్న టాటా గ్రూప్ నకు తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఐటీఐలలో అధునాతన నైపుణ్య కేంద్రాల ఏర్పాటుకు టీటీఎల్ భాగస్వామ్యం పంచుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పేందుకు చొరవ చూపాలని సీఎం టాటా గ్రూప్ ను స్వాగతించారు.

మ గ్రూప్ పెట్టుబడులకు తెలంగాణ వ్యూహాత్మకమైన కేంద్రంగా ఉందని, వీలైనంత మేరకు రాష్ట్రంలో తమ గ్రూప్ వ్యాపారాలను రాష్ట్రంలో విస్తరిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ అన్నారు. కొత్త ప్రభుత్వంతో కలిసి పని చేయాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం. ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తగజ్వేల్‌లో కెసిఆర్‌ను ఓడించేందుకు కుట్ర

(మొదటి పేజి తరువాయి)



నిరంతరం కేసీఆర్ ఆలోచించారన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి నెల రోజుకు కాలేదని.. బెదిరింపులకు పాల్పడుతూ కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్ గజ్వేల్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ వాళ్లు కేసులు, కుట్రలతో ముందుకు తీసుకెళు ‌_న్నారన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అన్నారని.. రూ.4వేలకు ఫించన్లు పెంచుతామన్నారని.. కరెంట్ బిల్లు కట్టొద్దు అన్నారన్నారు. రైతుబంధు పెంచుతాం అన్నారని.. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామనన్నారని.. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు చేతులెత్తేశారన్నారు. ప్రగతి భవన్‌లో 250 గదులున్నాయని.. బంగారు బాత్ రూములు ఉన్నాయని ఆరోపణలు చేశారని.. అక్కడ ఉంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి వాస్తవాలు చెప్పాలన్నారు. బీజేపీతో కొట్లాడతం అని దోస్తీ చేస్తున్నది ఎవరని ప్రశ్నించారు. బండి సంజయ్, అరవింద్, ఈటల రాజేందర్, రఘునందన్‌ను ఓడగొట్టింది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. ఈ దేశం అదానీ, అంబానీల చేతుల్లో ఉందని.. అదానీ అవినీతి వెనుక ప్రధాని ఉన్నారని.. ఈ ఇద్దరి చేతుల్లో 500 కంపెనీలు ఉన్నాయని రాహుల్ గాంధీ అంటున్నారని.. రేవంత్ రెడ్డి, అదానీ కలిసి హగ్‌లు, షేక్ హ్యాండ్ఇచ్చుకుంటున్నారన్నారు. ఇందులో రాహుల్ కరెక్టా, రేవంత్ కరెక్టా.. ? అంటూ ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వబోమంటే బీజేపీ కాంగ్రెస్ వాళ్లు ఎందుకు కొట్లాడం లేదని నిలదీశారు. మెడలు వంచుతామని చెప్పిన కాంగ్రెస్ వాళ్లు, బీజేపీ కేంద్రమంత్రుల మెడలో నేడు పూలదండలు వేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయ్యారో తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నదన్నారు. కేటీఆర్ దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకువస్తే దండగా అన్నారని.. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అక్కడికి వెళ్లడం వేస్ట్ అన్నారని.. మరి ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సైతం దావోస్ వెళ్లారని.. దానిపై ఏం సమాధానం చెబుతారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.

## పారిశ్రామిక రంగానికి మెరుగైన విద్యుత్

న్యూఢిల్లీ,జనవరి18 దావోస్ వల్డ్ ఎకానమిక్ ఫోరంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. అక్కడ పారిశ్రామిక రంగానికి సంబంధించి నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. వివిధ దేశాల ప్రతినిధులతో తమ ప్రభుత్వం ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అనుసరిస్తున్న విధానాన్ని వెల్లడించారు. ఎలా చేస్తే ఉత్పత్తి రంగం మరింత ప్రగతి సాధిస్తుందో వివరించారు. ప్రస్తుతం యుగంలో అన్నీ డిజిటలైజేషన్ అయిపోయాయి. మేకిన్ ఇండియాలో భాగంగా ప్రధాని మోదీ డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణంలోనే పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఉత్పత్తి రంగంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ఇలాంటి తరుణంలో పరిశ్రమలకు ప్రభుత్వం తరఫున నమ్మకం కలిగించేందుకు కృషి చేస్తున్నమన్నారు. అందులో భాగంగానే నిరంతరం నాణ్యమైన విద్యుత్ ను పరిశ్రమలకు ఇచ్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వనరులను ఉపయోగించుకుని పారిశ్రామిక రంగాన్ని ఎలా పునర్నిర్మించాలో వివరించారు. విశ్వసనీయత అనే దానికి విలువను పెంచడం వల్ల పారిశ్రామిక విప్లవాన్ని సాధించవచ్చన్నారు. దీంతో పాటు ఫ్లెక్సిబిలిటీని కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పని గంటలు, ఉత్పత్తి, నాణ్యత ఇలా అన్ని రకాలుగా వెసులుబాటు కల్పించడం వల్ల మరింత పురోగతి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నమ్మకాన్ని, వెసులుబాటును కల్పించడం వల్ల పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమని తన ట్విట్టర్ ఖాతాలో రాసుకొచ్చారు.

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

హైదరాబాద్,జనవరి18
నగర ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే క్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్ అమలు చేస్తున్నారు. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కఠిన నిబంధనలు తీసుకొస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాల్స్, థియేటర్స్, వ్యాపార భవనాల వద్ద రోడ్ పై పార్క్ చేస్తున్న వాహనాలకు నోటీసులు ఇస్తామని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, డీవీ శ్రీనివాస్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పాదచారులు ఫుట్ పాత్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను వినియోగించుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని సూచించారు. రాంగ్ రూట్ లో వాహనం నడిపి యాక్సిడెంట్ చేస్తే 304 పార్ట్2 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్ పాత్ ఆక్రమిస్తున్న వ్యాపారుల మీద చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైబరాబాద్ పరిధిలో 55 పేలికన్ సిగ్నల్స్

## శ్రీరామ జన్మభూమి పై స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జనవరి18 రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముందుగా గురువారం శ్రీరామ జన్మభూమి ఆలయంపై స్మారక పోస్టల్ స్టాంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. దీనితో పాటు రాముని చిత్రంతో కూడిన స్టాంపుల పుస్తకాన్ని కూడా ప్రధాని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేశారు. ఈ 48 పేజీల పుస్తకంలో 20 దేశాల స్టాంపులు ఉన్నాయి. రామాలయ పోస్టల్ స్టాంపు విడుదల అనంతరం ప్రధాని మోదీ ఓ వీడియో సందేశాన్ని కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ మొత్తం 6 తపాలా స్టాంపులను విడుదల చేశారు. వీటిలో రామాలయం, గణెశుడు, హనుమంతుడు, జటాయువు, శబరి మొదలైనవి ఉన్నాయి. ఈ 48 పేజీల పుస్తకంలో అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కంబోడియా, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు సహా 20కి మించిన దేశాలు విడుదల చేసిన పోస్టల్ స్టాంపులు ఉన్నాయి.

# గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతితో ఉద్రిక్తత

గుడివాడ,జనవరి18(ఆర్ఎన్ఎ): ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం గుడివాడలో ఉద్రిక్తతకు దారితీసింది. పోటాపోటీ నిరసనలు, ధర్నాలతో వాతావరణం వేడెక్కింది. మెయిన్ రోడ్డులో టీడీపీ, జనసేన ఓవైపు కార్యక్రమం నిర్వహిస్తుంటే... వైసీపీ మరో వైపు ఎన్టీఆర్ వర్ధంతి చేపట్టింది. దీంతో పోటాపోటీ నినాదాలతో గుడివాడ దద్దరిల్లిపోయింది. గుడివాడలో వైసీపీ, టీడీపీ జనసేన కూటమి చేపట్టిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఉద్రిక్తంగా మారాయి. మెయిన్ రోడ్డులో టిడిపి జనసేన, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు వర్గాలు ఒకరిపైకి ఒకరు రావడంతో పరిస్థితి యుద్ధవాతావరణాన్ని తలపించింది. వైసీపీ, టీడీపీ వర్గీయులను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు కిందపడిపోయారు. ఇరు వర్గాలను అదుపు చేయడంలో పోలీసులు నాన కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంత పెద్ద ఎత్తున పోలీసు బలగాలు ఘర్షణ ప్రాంతానికి చేరుకొని ఇరు పార్టీల శ్రేణులను అక్కడ నుండి పంపించి వేశారు. గుడివాడలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని టీడీపీ అధినేత చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదే టైంలో హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఫ్లెక్సీలు తీయడంపై కూడా రియాక్ట్ అయ్యారు. ఎన్టీఆర్‌ను చంపిన వ్యక్తులే నేడు పూజలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. చంద్రబాబు జిత్తులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

ఎన్టీఆర్ లాంటి మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా పని తాను పని చేస్తున్నట్లు అభిప్రాయపడ్డారు కొడాలి నాని. ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నానని అన్నారు. చంద్రబాబు కదలి రా అని తిరుగుతుంటే కోర్టులు జైలుకు కదలి వెళ్లి అంటున్నాయి ఎద్దేవా చేశారు. బాడీలో పార్ట్స్ పని చేయడం లేదని చంద్రబాబు తప్పించుకుని తిరుగుతున్నారని కామెంట్ చేశారు కొడాలి నాని. బాలకృష్ణ ,చంద్రబాబు లాంటి వారు వెయ్యి మంది కలిసి వచ్చిన జూ. ఎన్టీఆర్‌ను ఏం చేయలేరని విమర్శించారు. ఫ్లెక్సీలు తొలగించడం తప్ప వారికి వేరేది చేతకాదన్నారు. 2019 ఎన్నికల ముందు చంద్రబాబు 3 సార్లు గుడివాడలో పర్యటించి తనకు డిపాజిట్లు రావని చెప్పి వెళ్లాలని గుర్తు చేశారు నాని. అప్పుడు ఏం జరిగిందో ఇప్పుడూ అదే జరుగుతుందన్నారు. చంద్రబాబును గుడివాడలో పట్టించుకునే వారు ఎవరున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు రా కదలి రా సభలో 5వేల కుర్చీలు వేస్తే లక్ష మంది ఎలా వస్తారని ఎద్దేవా చేశారు. గుడివాడలో తనను ఓడించే వాడు ఇంకా పుట్టలేదన్నారు నాని. తనపై పోటీ చేసే అభ్యర్థులు మారుతున్నారని తను మాత్రం గెలుస్తూనే ఉన్నానన్నారు.

# విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు

(మొదటి పేజి (తరువాయి)




అనంతరం మాట్లాడుతూ..విమానయాన రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని... అత్మనిర్భర్ భారత్ కార్యక్రమం పౌర విమానయాన రంగానికి ఎంతో తోడ్పాటునందిస్తోందన్నారు. గత ఏడాది 15.2కోట్ల మంది ప్రయాణికులు విమానాల్లో ప్రయాణించారని తెలిపారు. 2030 కల్లా 30కోట్ల మందిని విమానయనాన్నికి దగ్గర చెయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలో అత్యధిక ఎయిర్ క్రాఫ్ట్ లను భారత్ కొనుగోలు చేస్తోందని.. మన దగ్గర 57 ఫ్లయింగ్ ట్రెడ్ ఆర్గనైజేషన్ లు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 10వేల మంది మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇస్తామని సింధియా చెప్పారు. డ్రోన్లకు 80శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. బోయింగ్, ఎయిర్ బస్ నుంచి ప్రపంచస్థాయి విమానాలను పలు సంస్థలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. అంతర్జాతీయ విమానాల ప్రదర్శనకు హైదరాబాద్ మరోసారి వేదికైంది. ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన ప్రదర్శనా కార్యక్రమం వింగ్స్ ఇండియా 2024 బేగంపేట విమానాశ్రయంలో గురువారం ప్రారంభమైంది. మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ , ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో వింగ్స్ ఇండియా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి వీకే సింగ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏవియేషన్ పరిశ్రమలో అత్యుత్తమమైనవి తమ వినూత్న విమానయాన సాంకేతికత, విమాన యంత్రాలను ప్రదర్శిస్తాయి. దీని థీమ్ 'అమృత్ కాల్‌లో భారతదేశాన్ని ప్రపంచానికి అనుసంధానించడమని.. ఇది భారత పౌర విమానయానానికి వేదిక అంటూ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. పౌర విమానయాన రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, గత రెండేళ్లలో ప్రయాణికుల సంఖ్య 260 మిలియన్‌లు పెరిగిందన్నారు.

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వింగ్స్ ఇండియా కార్యక్రమానికి ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందంటూ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హైదరాబాద్ నుంచి అమెరికాకు నేరుగా వారంలో మూడు సార్లు విమాన సౌకర్యం కల్పించాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామని తెలిపారు.

# రైతులకు ఎరువులు సిద్ధం చేయండి

(మొదటి పేజి (తరువాయి)



ఎరువుల కంపెనీల తో చర్చించి సిద్ధం చేయమని ఆదేశించారు. అంచనా ప్రకారం రైతుల అవసరాల మేరకు, ఎరువులను ముందస్తుగానే గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మార్క్ ఫెడ్ , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ నుండి లారీ డ్రైవర్ల సమ్మె కారణంగా నిర్మల్ జిల్లాలోని రెండు ప్రాంతాలలో ఎరువుల సరఫరాలో జాప్యం పై స్పందిస్తూ జిల్లా అధికారులను సకాలంలో కావలిసిన ఎరువులను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రాంతాల వారీగా, పంటల వారీగా, పంట దశల వారీగా ఎరువుల అవసరాలను ముందస్తుగానే గుర్తించి, అవసరం మేరకు ఎరువులను అంచనా వేసుకుని గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో వుంచవలసిందిగా అధికారులను నిర్దేశించారు. దీనిపై రైతులు ఎటువంటి ఆందోళన గురి కావాల్సిన అవసరం లేదని కావాల్సిన ఎరువుల నిల్వలు ఉన్నయని తెలిపినారు. పాత రుణాల బకాయిల గురించి సమిక్షించారు, ఈ సమిక్షలో మొండి బకాయిలు మరియు నాన్ అగ్రికల్చర్ రుణాలను తీర్చని వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రుణాలను నియమాల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నిజామాబాద్ పర్యటనలో రైతులు ఇచ్చిన వినతి పత్రాలు పై సానుకులముగా స్పందించి ఫాక్స్ లో నిభందనలకు విరుధముగా తీసుకున్న రుణాల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏం.డి టెస్ కాబ్ ని ఆదేశించారు.

అలాగే ఫాక్స్ సంఘాలని బలోపేతం చేయాలని సూచించారు. వారం రోజులలో రుణాలను తీర్చనీ వారి పై, రుణాల రికవరీ చేయని అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశించారు.

## ఆరు నెల్లో కాంగ్రెస్‌పై ప్రజా తిరుగుబాటు

హైదరాబాద్,జనవరి18 ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ- అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారని.. మొన్న రేవంత్ కూడా అదానీ-మోదీ ఒకటేనని విమర్శించారని గుర్తు చేశారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఏడాదిలో వరుసగా వివిధ ఎన్నికలు ఉన్నాయని.. వీటిని ఎదుర్కోవడం కోసం పార్టీ సంసిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం అయిన ఆయన.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు బలంగా ఉన్నాయని నమ్మకం వెలిబుచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు విస్తృతంగా పనిచేయాలని కోరారు. జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలను మరింత యాక్టివేట్ చేస్తామన్నారు. త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలతో సమావేశం ఉంటుందని.. అందులోనే శాసన మండలి పార్టీ నేతను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒత్తిడి కొనసాగిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు గుర్తు చేస్తామన్నారు. హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. అసెంబ్లీలో ఉన్న బలమైన ప్రతిపక్షాలు శాసనసభ వేదికగా ప్రశ్నిస్తాయని హెచ్చరించారు. శాసనమండలి సభ్యులు పార్టీకి కళ్లు, చెవుల మాదిరిగా పని చేయాలని అన్నారు. శాసనమండలి సభ్యులు తమ నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పోలిట్ బ్యూరో వరకు పునర్వ్యవస్థీకరించాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నారని చెప్పారు. చురుకైన నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ ఉపయోగించుకుంటుందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేతలు



# మోడల్ నియోజకవర్గంగా పాలకుర్తి తీర్చిదిద్దాలి

**– కార్యకర్తలకు దిశానిర్దేశం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కార్యకర్తలు,

నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నాయకులందరు సమిష్టి కృషితో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసామని, పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ కార్యకర్త సమిష్టిగా పని చేయాలన్నారు. ఏ ఒక్కరు అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా,

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అందేలా ప్రతీ కార్యకర్త ఒక వాలెంటరిలా పనిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాలను అభివృద్ధి పదంలో ముందు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ఘన సన్మానం



ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ములుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కని గురువారం పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సర్పంచ్ నిర్మల హరినాధం, గ్రామ పంచాయతీ పాలక వర్గం మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతీ కుటుంబంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. అందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రం లో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శిధిలావస్థలో ఉన్న బస్టాండ్ ని అద్భుతంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా, మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం నేను ఉన్నానని ఎంతో మందికి అండగా నిలబడిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రిగా ఉండటం చాలా సంతోషించాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, సీఈఓ ప్రసూన రాణీ, జిల్లా పంచాయతి అధికారి వెంకయ్య, డీఎల్ పిఓ స్వరూప రాణి, స్థానిక సర్పంచ్ బండారి నిర్మల, ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతి పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

# మల్లన్న దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మల్లన్న దేవాలయం ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు అధ్యక్షతన దేవదాయ శాఖ వరంగల్ డివిజనల్ పరిశీలకులు జి సంజీవరెడ్డి పర్యావేక్షణలో గురువారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం తేది 30.12.2023 నుండి తేది 18.01.2024 వరకు18 రోజుల వ్యవధిలో 31,36,817 రూపాయల హుండీ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వివిధ టికెట్ల ద్వారా 69,33,448 రూపాయల ఆదాయం, మొత్తం (టికెట్స్,హుండీ కలిపి) 1,00,70,265 రూపాయల ఆదాయం వచ్చినట్లు వివరించారు. హుండీలలో వెలువడిన మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలో వేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం దేవాలయానికి వచ్చిన ఆదాయం కంటే ఈ సంవత్సరం 16,21,369 రూపాయల ఆదాయం పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.మల్లయ్య, ఐనవోలు పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ రఘున రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ వారు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**– కార్యక్రమంలో పాల్గొన్న ఏసిపి రఘు చందర్**



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రఘు చందర్, ఎస్సై ప్రవీణ్ కుమార్, బ్యాంకు సిబ్బంది, అంగన్వాడి, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సదరం శిబిరంలో దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షలు



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారంసదరం క్యాంపు నిర్వహించారు. దివ్యాంగులకు నిర్వహించిన నిర్ధారణ పరీక్షలకు వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 99 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 95 మంది మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు వైద్యులు తెలిపారు. అర్హులైన దివ్యాంగుల అందరికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుండి నిర్ధారణ సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు డిఆర్డిఎ పెన్షన్ విభాగం అధికారులు పేర్కొన్నారు. ఈ సదరం శిబిరంలో ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ చందు నాయక్, నరసింహారెడ్డి, వేణు, భరత్, వీరయ్య, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి డి.ఆర్.డి.ఏ. సదరం విభాగం అధికారులు రవి కిరణ్ తదితరులు ఉన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ వర్ధంతి

**– విగ్రహానికి నివాళులు అర్పించిన ఈగ మల్లేశం**



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హన్మకొండ, బాలసముద్రంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో దివంగత నేత ఎన్టీఆర్ 28వ, వర్ధంతి సందర్భంగా గురువారం అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడిన నాయకులనన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని భావించిన రాయకీయనాయకులని కొనియాడారు. ప్రజానీకం ఉద్యోగాలు, ఆర్థిక వనరులు, చేతి వృత్తులు, వైద్య, విద్య రంగాలలో, రైతు సంక్షేమం ఇలా అన్ని రంగాలలో ప్రజలు ఎదిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని అనేక సందర్భాలలో ఎన్టీఆర్ మాట్లాడిన తీరుగుర్తు చేశారు. తెలుగు వాళ్ళకి ప్రత్యేక స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి, 9 నెలలలోనే అధికారంలోకి వచ్చిన ఘనతను రాజకీయ నాయకులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. దివంగత నేత ఎన్టీఆర్ నాడు ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను నేటి ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుంటే పేదోళ్లకి పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా..? ఎంతమంది పాలకు మారినా..? ఎన్ని సంవత్సరాలు గడిచినా తెలుగు ప్రజల గుండెలో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన శక్తి ఎన్.టి. రామారావు అన్నారు. ఈ వేడుకల్లో నెల్లికుదురు పిఏసిఎస్ ఛైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆరె సుదర్శన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన సంపత్ యాదవ్, సీనియర్ రాజకీయ నాయకులు సిలివేరు కుమారస్వామి, కరిమిల్ల సంపత్ రావు, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ పోనుగోటి రామారావు, అన్నమనేని దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారంలో జాప్యం చెయ్యొద్దు

**– హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం విషయంలో జాప్యం లేకుండా చూడాలని జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సి,ఎస్టీ కేసులు, వాటి పురోగతి, ఎస్సిఎస్టీలకు సంబంధించిన రెవెన్యూ అంశాలు, సమస్యలపై సమీక్షించారు. గత విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యలపై ప్రస్తావించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి ఎస్సిఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన అంశాలపై సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకుని పరిష్కరించాలని అన్నారు. ఇప్పటి వరకు అందిన ఫిర్యాదుల పరిష్కరానికీ రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదులు వస్తే, ఎలాంటి చర్యలు చేపట్టారనే వివరాలను వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ మూడు నెలలకోసారి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తామన్నారు. బాధితులకు పరిహారం, అందేవిధంగా చర్యలు చెపడతామన్నారు. ప్రతీ నెల 30వ తేదీన గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 2018 నుండి ఇప్పటి వరకు 27 కేసులు విచారణలో ఉన్నాయన్నారు. పెండింగ్ ట్రయల్ కేసులు 2010 నుండి ఇప్పటి వరకు 183 కేసులు ఉన్నాయన్నారు. ఎస్సీఎస్టీ కేసుల్లో బాధితులకు 10,45000 రూపాయల పరిహారం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మెన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎస్సిఎస్టీలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఎన్ని ఉన్నాయి, ఏమైనా కబ్జాకు గురయ్యాయా, ఎఫ్టీఎల్ పరిధిలో భూములు ఎంత వరకు ఉన్నాయనే వివరాలపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఏ. భారీ, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలె, హనుమకొండ ఆర్డీఓ రమేష్, కాజిపేట ఏసీపీ డేవిడ్ రాజ్, మామూనూరు ఏసీపీ సతీష్ బాబు, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఎస్సి,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ పల్లెపాడు దామోదర్, చుంచు రాజేందర్, నునావత్ జవహర్ లాల్, సింగారపు రవి ప్రసాద్, రడపాక పరంజ్యోతి, ఎస్సి వెల్ఫేర్ డీడీ నిర్మల, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవీ లత, హనుమకొండ, సుబేదారి, కె యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రావు, షూకూర్, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం 19 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

## సంపాదకీయం

# సమగ్ర పంటల విధానం ఏదీ !

## అహంకారం చావని బిఆర్‌ఎస్ నేతలు !

చింతచచ్చినా పులుపు చావలేదన్నది సామెత... ఇది సరిగ్గా బిఆర్‌ఎస్ నేతలకు వర్తిస్తుంది. అధికారం పోయినా అహంకారం చావలేదు. తెలంగాణను అడ్డంగా దోచుకుని అప్పులకుప్పగా చేసి..ఎన్నో హామీలు గుప్పించి.. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను వంచించిన నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే విమర్శలకు దిగడం చూస్తుంటే వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా వంద రోజులు కూడా కాలేదని ఆగుతున్నామని, లేకపోతే హామీల అమలుపై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వాళ్లమని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ టి.హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి పరాకాష్టగా చూడాలి. అలాగే ఇంకా ప్రజలు కెసిఆర్‌నే సిఎంగా కోరుకుంటున్నారని..కెసిఆర్ సిఎంగా లేకపోవడంతో బాధపడు తున్నారని మరో ఎమ్మెల్యే కెటి రామారావు చేసిన వ్యాఖ్యలు కూడా అధికార అహంకారాన్ని సూచిస్తు న్నాయి. ఈ ఇద్దరు నేతలు గత కొన్ని రోజులుగా చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారాన్ని పరాకాష్టకు చేర్చాయి. తెలంగాణ ప్రజలు చెమటోడ్చి, ప్రాణాలు అర్పించి తెచ్చిన తెలంగాణలో అధికారం అనుభవించి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్న వారి అవినీతిని చీల్చి చెండాడాలి. చరిత్రలో మరోమారు ఇలా అధికారం అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడాలంటే భయపడేలా చేయాలి. నిజానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరవాత తీసుకుంటున్న చర్యలను ప్రజలు స్వాగతిస్తున్నారు. ప్రజలు నిరంకుశ పాలన పీడవిరగడ అయ్యిందన్న భావనలో స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నారు. ముందుగా అనేక అక్రమాలకు బిఆర్‌ఎస్ నేతలు సమాధానం చెప్పాలి. అందులో ధరణి అక్రమాలు, మిషన్ భగీరథ దుర్వినియోగం, మిషన్ కాకతీయ దుర్వినియోగం వంటివి ఉన్నాయి. నిన్నిటికి నిన్న ఖాజాగూడలో అక్రమంగా విల్లాల కోసం ప్రభుత్వ భూముల్లో రోడ్డు వేయడం వంటివి వున్నాయి. ఇవికాక నయీం డైరీ, మియాపూర్ భూముల బాగోతం, 111 జీవో రద్దు, ప్రభుత్వ భూముల ఆక్రమ అమ్మకాలు, అక్రమ ఆక్రమణలు, సొంతపార్టీకి కోకాపేటలో భూముల కేటాయింపు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు వంటివన్నీ ఉన్నాయి. అన్నింటికి మించి భూములను అప్పనంగా అమ్మి తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు. సకాలంలో జీతాలు ఇవ్వలేదు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌ను భ్రష్టపట్టించారు. ఇంటర్ పరీక్షల పేపర్ల లీకేజీలతో విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక అధికార దుర్వినియోగాలు కోకొల్లలు. వీటికి సమాధానం రావాలి. అంతెందుకు జర్నలిస్టులకు భూ కేటాయింపులో సుప్రీం తీర్పును కాలరాచినందుకు నిలదీయవచ్చు. సుప్రీం తీర్పునే ఖాతరు చేయని వారు పాలకులు ఎలా అవుతారో చెప్పాలి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరింత అప్రమత్తం కావాలి. బిఆర్‌ఎస్ అక్రమాలను ఎక్కడిక్కడ నిలదీయాలి. ఈ సమస్యలపై ప్రశ్నలు సిద్దం చేసుకుని నిలదీయాలి. ఎంపి ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలో అడగాలి. ఎందుకు తెలంగాణను భ్రష్టు పట్టించారో అడగాలి. కొన్ని రోజులైతే బిఆర్‌ఎస్ నేతలు ఇంట్లో కూర్చున్నా, రండి రండని ప్రజలే బయటకు తీసుకువస్తారని హరీష్ రావు అనడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ప్రజలు అంత వెర్రిబాగుల వారని అనుకుంటున్నారా ఏమో అని అనిపిస్తోంది. కర్నాటక లో ఐదు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని హరీష్ రావు విమర్శించడం అహంకారానికి పరాకాష్ట. అక్కడి సంగతి ఎందుకు ..ఇక్కడి తమ పదేళ్ల అవినీతిపై మాట్లాడితే మంచిది. శ్వేతపత్రాలపై మాట్లాడాలి. విద్యుత్ కొనుగోళ్ల అవినీతిపై మాట్లాడాలి. రైతుబంధు పేరుతో అప్పనంగా దోచిన సంగతిపై మాట్లాడాలి. కర్ణాటక ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలుతుందని ఎవరో హెచ్చరించారని అంటున్న హరీష్ రావు..ఇక్కడ కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడాలి. మన దగ్గర కూడా కాంగ్రెస్ నేతలు గ్యారంటీల చావు వార్త చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని చెప్పడం ద్వారా తమ పార్టీ వారిలో భరోసా నింపవచ్చేమో కానీ ప్రజలను ఇకముందు ఎంతమాత్రం నమ్మించలేరని గుర్తించాలి. తెలంగాణ పేరుతో వంచించిన పాపం ఇంకా భరించాల్సిన అసవరం ప్రజలకు లేదు. ఇంతకాలం అధికారంలో ఉండి కాకమ్మ కథలు చెబుతూ వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించడం ద్వారా ప్రజలు మరోమారు విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ సమస్యలకి పరిష్కారం కోసం బిఆర్‌ఎస్ నేతలను ఎక్కడిక్కడ నిలదీయాల్సిన సమయం వచ్చింది. అప్పులు ఎవరు కడతారో..ఎలా కడతారో చెప్పాలని నిలదీయాల్సిన అవసరం వచ్చింది. కిషన్ రెడ్డినో, రేవంత్ రెడ్డినో, బండిసంజయ్‌నో విమర్శించి పబ్బం గడుపుకునే రోజులు పోయాయని కెటిఆర్, హరీష్ రావులు గుర్తించాలి. ప్రజలను ఇంకా మాయమాటలతో మోసపుచ్చలేమని గుర్తించాలి. వారివల్ల ఒక్క పనికాదని గత పదేళ్లలో తేలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓడిస్తేనే వాళ్లు చేసిన పాపాలు పూర్తిగా పరిహారం అవుతాయి. గత పదేళ్లలో విభజన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. వాటిని సాధించడంలో బిఆర్‌ఎస్ ఎంపిలు కనీస ప్రయత్నం చేయలేదు. అప్పుడే చేయని వారు ఇప్పుడు చేస్తారన్న భరోసా లేదు. ఈ కీలక సమయంలో బిఆర్‌ఎస్ ఎంపిలు ఢిల్లీలో ఉంటే..తెలంగాణకు మరింత నష్టమని గుర్తించాలి. ఇది పాముకు పాలుపోయడమే అవుతుంది.

# స్వామిగౌడ్, ప్రకాశ్ గౌడ్‌లతో పొన్నం చర్చలు

**కాంగ్రెస్‌లో చేరాలని కోరినట్లు సమాచారం -నేరుగా ఇంటికి వెళ్లి చర్చించినట్లు ప్రచారం**



హైదరాబాద్,జనవరి18 తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేరికలపై దృష్టి పెట్టింది. శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ ను పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ లో స్వామిగౌడ్ నివాసానికి వెళ్లారు. స్వామిగౌడ్‌తో పాటు కుటుంసభ్యులతో చర్చించారని తెలుస్తోంది. పార్టీలో చేరిక ఆహ్వానంపై స్వామిగౌడ్ ఎలా స్పందించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. పొన్నం ప్రభాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోనూ చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది.
టీఎన్జీవో నాయకుడుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వామిగౌడ్.. బీఆర్ఎస్ తో తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసన మండలికి ఎన్నికయ్యారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత శాసన మండలి తొలి చైర్మన్ గా ఆయనకు కీలక పదవి అప్పగించారు.గతేడాది ఏప్రిల్‌లో శాసనమండలి సభ్యుడిగా, మండలి చైర్మన్‌గా పదవీ కాల పరిమితి పూర్తి చేసుకున్న స్వామిగౌడ్ కొంతకాలంగా టీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో అంతగా కనిపించట్లేదు. గతంలో గవర్నర్ కోటాలో శాసనమండలికి నామినేట్ అయిన స్వామిగౌడ్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ స్థానం నుంచి టీఆర్ఎస్ టికెట్ ఆశించారు. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి పోటీకి ఆసక్తి చూపినా అవకాశం లభించలేదు. ఏదేని ముఖ్యమైన కార్పొరేషన్ పదవి దక్కుతుందని ఆశించినా పార్టీ అధిష్టానం నుంచి స్పందన లేకపోవడంతో స్వామిగౌడ్ అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలో 2020లో ఆయన బీఆర్ఎస్ ని వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయన ఉండలేక తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత స్వామిగౌడ్ తన రాజకీయ భవిష్యత్ గురించి పునరాలోచించారు. పొన్నం ప్రభాకర్ ఆహ్వానంతో కాంగ్రెస్ లోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డితో స్వామిగౌడ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. గతంలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డిని పొగిడారు. 'బడుగు, బలహీన వర్గాలకు రేవంత్‌రెడ్డి బలమైన వెన్నుపూస, చేతికర్రగా మారారు. తెల్లబట్టల నేతలకు అమ్ముడుపోవద్దని అంటూ రేవంత్‌రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. 'తెలంగాణ ఉద్యమంలో స్వామిగౌడ్ అన్న పాత్ర ఎవరూ కాదనలేనిది. సమైఖ్య పాలనలో ఆయనపై దాడిచేసిన అధికారులకు కీలక బాధ్యతలిచ్చారు.

తెలంగాణ బడుగు, బలహీనవర్గాల బిడ్డను గుర్తింపులేకుండా పక్కనపెట్టారు'అని రేవంత్‌రెడ్డి కూడా ప్రశంసించారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. అంతే కాదు..రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా కూడా లేరు. అందుకే కాంగ్రెస్‌లో చేరకుండా బీజేపీలో చేరారు. ఇప్పుడు రేవంత్ కూడా ఆహ్వానించే అవకాశం ఉంది.. ఉద్యమకారులకు గుర్తింపునిస్తామని రేవంత్ చెబుతున్నారు కాబట్టి పార్టీలో చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## అయోధ్య వాతావరణంపై ఐఎండి వెబ్ పేజీ

**నిత్యం ఉష్ణోగ్రతలు తెలిపేలా చర్యలు**

అయోధ్య,జనవరి18 శ్రీరాముని ప్రాణప్రతిష్ట జరిగే ఈ నెల 22న అయోధ్యలో వాతావరణ వివరాలు తెలియజేసేందుకు భారత వాతావరణ శాఖ ఐఎండీ ఏకంగా ఒక ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించింది. ప్రాణప్రతిష్ట వేడుక జరిగే 22న అయోధ్యలో అత్యల్ప ఉష్ణోగ్రత 10.7 డిగ్రీల సెల్సియస్, అత్యధిక ఉష్ణోగ్రత 22.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుందని ఐఎండీ తెలిపింది. అయోధ్యలో 22వ తేదీన ఉండే ఉష్ణోగ్రతలతో పాటు తేమ, గాలి వేగం తదితర వాతావరణ సంబంధిత అంశాలను కూడా ఐఎండీ ఏర్పాటు చేసిన వెబ్‌పేజీ తెలియజేస్తోంది. 17వ తేదీ నుంచి వారం రోజుల పాటు అయోధ్యలో ఉష్ణోగ్రతల ఫోర్‌క్యాస్ట్‌తో పాటు ఇక్కడ ఈ వారం రోజుల్లో ప్రతి రోజు ఏ సమయంలో సూర్యోదయ, సూర్యాస్తమయా లవుతాయనే వివరాలను కూడా ఐఎండీ పొందుపరిచింది. ఈ వివరాలన్నింటని హిందీ, ఆంగ్లం, ఉర్దూ, చైనీస్, ఫ్రెంచ్, స్పానిష్ భాషల్లో ఐఎండీ అందుబాటులో ఉంచింది. కేవలం అయోధ్యనే కాకుండా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, వారణాసి, లక్నోలతో పాటు రాజధాని న్యూ ఢిల్లీ నగరాల వాతావరణ వివరాలను కూడా ఐఎండీ వెబ్‌పేజీలో ఎప్పటికప్పుడు తెలియజేస్తోంది. పర్యాటకుల సౌకర్యార్థమే ఐఎండీ ప్రత్యేక వెబ్‌పేజీని రూపొందించినట్లు సమాచారం.

## భారత్ స్పేస్ స్టేషన్.. ఇస్రో చైర్మన్ కీలక ప్రకటన

చండీగఢ్:భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటుపై ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక విషయం వెల్లడించారు. భారత స్పేస్ స్టేషన్ ప్రాథమిక వెర్షన్ 2028లో నింగిలోకి వెళు తుందని తెలిపారు.హర్యానాలోని ఫరీదాబాద్‌లో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కార్యక్రమం సందర్భంగా సోమనాథ్ మాట్లాడారు.'భారత్ స్పేస్ స్టేషన్‌కు సంబంధించి వచ్చే ఏడాదికల్లా తొలి రౌండ్ పరీక్షలు నిర్వహిస్తాం. స్పేస్ స్టేషన్ బేసిక్ మోడల్‌ను 2028లో కక్ష్యలోకి పంపి 2035కల్లా దానికి పూర్తిస్థాయి రూపు తీసుకువస్తాం. స్పేస్ స్టేషన్ క్రూ కమాండ్ మాడ్యూల్, నివాస మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్, డాకింగ్ పోర్ట్ అనే విభాగాలు కలిగి ఉంటుంది.ఈ మొత్తం స్టేషన్ 25 టన్నుల బరువు ఉంటుంది. అవసరమైతే తర్వాత దీనిని విస్తరిస్తాం. స్పేస్ స్టేషన్ ద్వారా మైక్రో గ్రావిటీ పరిశోధనలు చేస్తాం' అని సోమనాథ్ తెలిపారు. కాగా, ఇప్పటివరకు నింగిలో అంతర్జాతీయ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్) మాత్రమే ఉంది. దీనిని అమెరికా, కెనడా, జపాన్, యూరప్ సంయుక్తంగా నిర్మించాయి.

## కోల్ ఇండియా హాకీ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర




భూపాలపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో హాకీ టోర్నమెంట్ క్రీడలు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు నాలుగు రోజుల పాటు సాగనున్నాయని తెలిపారు. ఈ హాకీ క్రీడా పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 8 హాకీ జట్టు క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడాకారులు హాకీ లెజెండ్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. యువకులు ఆరోగ్యంగా దృఢత్వం కలిగి ఉండాలంటే ప్రతి రోజూ వ్యాయామం చేయాలని అన్నారు. మానసిక ప్రశాంతతకు, శారీరక ఉల్లాసానికి ఆటలు ఔషదంగా పనిచేస్తాయని అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం తరుపున అన్నివిధాలా ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఘనంగా దివంగత నేత ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం 28వ, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి చాడ మరియా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగులకు రాజకీయ అవకాశాలు కల్పించిన సమ సమాజ వాది, మహిళలకు సమాన హక్కులు కల్పించిన అభ్యుదయవాది, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని చాటిచెప్పిన మహనీయుడన్నారు. నటుడిగా కళామ్మ తల్లికి సేవలు అందించిన ఎన్టీఆర్ తన పాలనలో ప్రజలకు సరికొత్త సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడని కొనియాడారు.

## వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులకు అవార్డు



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని బండౌతపురం గ్రామం వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులకు అవార్డు లభించింది. గురువారం బాల వికాస సంఘం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బాల వికాస వారి సహాయ సహకారాలతో బండౌతపురం గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బండౌతపురం గ్రామానికి చెందిన బాలవికాస కమిటీ సభ్యులు చాలా కాలంగా గ్రామ ప్రజలకి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నారు. ఇటీవల ఏ గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నారన్న విషయమై బాల తెరిసా ట్రస్టు వారు గ్రామాల వారీగా విచారణ చేపట్టారు. దీంతో బండౌతపురం గ్రామ ప్రజలకు వాటర్ ప్లాంట్ సభ్యులు స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారని గ్రామస్తులు చెప్పడంతో ఆ గ్రామ వాటర్ ప్లాంట్ సభ్యులకు ఉత్తమ వాటర్ ప్లాంట్ అవార్డు దక్కిందని సభ్యులు తెలిపారు. బాలవికాస సంఘ సభ్యులు నిర్మల, మౌనిక, లక్ష్మి, అరుణ, కోమల, రేఖ, పూల, రజిత అవార్డు తీసుకున్నారు.

## జాతర సమీపంలో మహిళా వ్యాపారి అదృశ్యం



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతి నిధి: ఐన వోలు జాతర సమీ పంలో రింగుల వ్యాపా రం చేస్తు న్న వివాహిత మహిళా అదృ శ్యమె నట్లు గురువారం ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. తమ కూతురు కనిపిం చడం లేదని తప్పిపో యిన మహిళా తల్లిదం డ్రులు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అదృశ్యమైన మహిళా ఎస్.కే మహబూబి (22) సంవత్సరాలు రాయపర్తి మండలం జగన్నాదపల్లి గ్రామానికి చెందిన వారని తెలిపారు. మల్లన్న దేవాలయంలో జరిగిన మూడురోజుల బ్రహ్మోత్సవాలలో భాగంగా జాతర సమీపంలో రింగుల వ్యాపారం చేస్తూ 17వ, తేదీన కనిపించడం లేదని ఆమె తల్లితండ్రులు పోలీస్ స్టేషన్ సంప్రదించినట్లు తెలిపారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన మహిళా ఆచూకీ తెలిసిన వారు 8712685030, 8712685244 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## సూచిక బోర్డుల ఏర్పాటు చేయండి మహాప్రభో..!



గద్వాల్: అయిజ – ఎమ్మిగనూరు మార్గంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి మహాప్రభో అంటూ ప్రయాణికులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. సూచిక బోర్డ్ సౌకర్యం లేక ప్రతీరోజు చాలా మంది ప్రయాణికులు దారి తప్పుతున్నారు. సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయకపోవడంతో దారి తెలియని కొంత మంది ప్రయాణికులు కొన్ని కిలో మీటర్ల మేర వృదా ప్రయాణం చేస్తున్నారు. మంత్రాలయం, నాగులదిన్నె, ఆదోని, బళ్లారి లాంటి ముఖ్య పట్టణాలకు వెళ్లే ప్రయాణికులకు అయిజ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. దీంతో చాలా మంది ప్రయాణికులు కర్నూల్ రోడ్డు మార్గంలో కిలో మీటర్ల దూరం వృధాగా ప్రయాణం చేసి, వెనుదిరిగి వస్తున్నారు. నాగులదిన్నె బ్రిడ్జి ప్రారంభోత్సవం జరిగిన తరువాత తెలంగాణ రాష్ట్రం నుంచి రాయలసీమ, కర్ణాటకలోని కొన్ని ముఖ్య ప్రాంతాలకు ఈ మార్గంలో (షాట్ కట్) దూరం తగ్గుతుందని చాలా మంది ప్రయాణికులు అయిజ మీదుగా ప్రయాణిస్తూ ఉంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వం వహించకుండా ప్రయాణ మార్గం చూపించే విధంగా సత్వరమే సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

శుక్రవారం
19 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

# నటి వేదిక కీలక భూమికలో ఫియర్

కథానాయిక వేదిక ప్రధాన పాత్ర పోషిస్తున్న 'ఫియర్' చిత్రం




హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యింది. ఈ సినిమాకి హరిత గోగినేని దర్శకత్వం చేస్తుండగా, దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఉంటుందని దర్శకురాలు హరిత గోగినేని చెపుతున్నారు. ఇందులో అరవింద్ కృష్ణ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్స వానికి సీనియర్ నటుడు మురళీ మోహన్, దర్శకుడు కరుణాకరన్ ముఖ్య అతిధులుగా వచ్చి టీముకి తమ అభినందనాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, బిగ్ బాస్ ఫేమ్ సోహైల్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సినిమా షూటింగ్ గురించి ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను అని కథానాయకురాలు వేదిక చెప్పింది. ఎందుకంటే ఇలాంటి ఒక సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రం చెయ్యడం తనకి ఇదే మొదటిసారి అని చెప్పింది. ఆమె పాత్రలో ఎన్నో వైవిధ్యాలు వుంటాయని, అలాగే తన నటనని కనపరిచే చిత్రం ఇది అవుతుందని చెప్పింది. ఇంతకు ముందు తెలుగులో 'కాంచన', 'రూలర్' సినిమాల్లో నటించాను,

అలాగే ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. ఇప్పుడు దర్శకురాలు హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేసి ఈ కథ నాకు చెప్పినప్పుడు నేను బాగా ఇంప్రెస్ అయ్యాను.

'స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్ తో ఈ 'ఫియర్' సినిమా చేస్తున్నాం.

# ఓజిలో పాటపాడనున్న పవన్ కళ్యాణ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ప్రజెంట్ పాలిటిక్స్ మీద ఆయన ఫుల్ కాన్సంట్రేట్ చేశారు. అందువల్ల, షూటింగులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన షూటింగ్ చేయడం లేదు గానీ... ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సినిమా మీద వర్క్ చేయడం ఆపలేదు. పవన్ నటిస్తున్న క్రేజీ సినిమాల్లో 'ఓజీ' ఒకటి. దీని గురించి సంగీత దర్శకుడు తమన్ ఓ అప్డేట్ ఇచ్చారు.

వన్ కళ్యాణ్ స్టార్ హీరో. ఆయన హీరో మాత్రమే కాదు... ఆయనలో ఓ సింగర్ కూడా ఉన్నారు. ఆయనతో పాట పాడించాలని తమన్ ప్లాన్ చేస్తున్నారు. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న సినిమా 'ఓజీ'. ఆ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 'ఓజీ' స్క్రిప్ట్ లో పవన్ గారి చేత పాడించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మేం ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం' అని చెప్పారు.




# ట్రైలర్‌తో అదరగొట్టిన... ఊరుపేరు భైరవకోన !

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ..ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు.సందీప్ కిషన్ , వర్ష బొల్లమ్మ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంఛ్ చేశారు. కన్నులతో చూసేది కొంచెమే..గుండెల్లో లోతే కనిపించెనే..అంటూ హీరోయిన్ అందం గురించే వర్ణించే సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. గరుడపురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవ కోన.. భగవంతుడి ఆధీనంలో లేనిది కర్మ సిద్దాంతం.. లిఖించబడ్డదే జరుగుతుంది. రక్తపాతం జరగనీ అంటూ గూస్‌బంప్స్ తెప్పించే సంభాషణలతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ భైరవకోనలో ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెడుతూ కట్ చేసిన ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేస్తుంది. ఏఎంబీ సినిమాస్‌లోని స్క్రీన్ 2లో ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు. ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం ఈ మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు.ప్రేక్షకుల్లో ఈ ట్రైలర్ ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. చాలా రోజులుగా హిట్ లేని సందీప్ కిషన్ ఈ మూవీతో సూపర్ హిట్ కొట్టబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఇందలో సందీప్ కు జోడీగా వర్ష బొల్లమ్మ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన 'నిజమే నే చెబుతున్నా' లిరికల్ వీడియో సాంగ్ కు భారీ రెస్పాన్స్ వచ్చింది.ఈ సినిమాకు శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.




# విడుదలకు ముందే దేవర ఓటిటి రైట్స్

ఓటీటీ రైట్స్, శాటిలైట్ రైట్స్ కోసం పోటీ మొదలయిపోతోంది. ఇప్పటికీ ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి 'దేవర' కూడా యాడ్ అయ్యింది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో మూవీ అని తెలియగానే ప్రేక్షకుల్లో విపరీతంగా ఆసక్తి పెరిగిపోయింది. ఇక ఇందులో ఎన్‌టీఆర్ లుక్‌తో పాటు టైటిల్ రివీల్ చేయగానే ఫ్యాన్స్ అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అప్పటినుండే ఈ మూవీ ఓటీటీ రైట్స్ కోసం సంస్థలు పోటీపడ్డాయి. ÷నైల్‌గా 'దేవర' ఓటీటీ రైట్స్‌ను రికార్డ్ ప్రైజ్‌తో నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకుందని సమాచారం. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో ఇప్పటికే 'జనతా గ్యారేజ్' సినిమా వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఒక మంచి మెసేజ్ ఓరియెంటెడ్ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్‌ను జోడించి హిట్ కొట్టడం కొరటాల శివ స్టైల్. అలాంటి ఈసారి ఎన్‌టీఆర్‌తో 'దేవర' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదలయినప్పటి నుండి కొరటాల ముందు సినిమాల్లో లేని డిఫరెంట్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయని ప్రేక్షకులు బలంగా నమ్మడం మొదలుపెట్టారు. పైగా ఇందులో వైలెన్స్ కూడా బాగానే ఉంటుందని దర్శకుడు చెప్పుకొచ్చాడు.

## ధనుష్ హీరోగా ..

# శేఖర్ కమ్ముల కొత్త సినిమా

చాలామంది దర్శకులు అగ్ర నటులతో పనిచేస్తూ, పెద్ద బ్జడెట్ సినిమాలు తీస్తూ పేరు తెచ్చుకుంటారు, కానీ చిన్న బడ్జెట్ తో సృజనాత్మకమైన సినిమాలు తీసి అగ్ర దర్శకులతో సమానంగా పేరు తెచ్చుకున్న దర్శకుడు ఎవరైనా వున్నారు అంటే, అది ఒక్క శేఖర్ కమ్ముల మాత్రమే. అతను తీసిన ప్రతి సినిమాలోనో ఒక మంచి సందేశం ఉంటుంది, వినోదం ఉంటుంది, అలాగే తెలుగుదనం ఉంటుంది. తాను రాసుకున్న కథలకి వెండితెర మీద ఒక రూపం కల్పించి, ప్రేక్షకుల మదిలో కలకాలం ఉండేట్టు చిత్రాలు తీయగల దిట్ట శేఖర్ కమ్ముల. శేఖర్ కమ్ముల ఇప్పుడు తమిళ నటుడు ధనుష్‌తో సినిమా చేస్తున్నారు. దీనికి సునీల్ నారంగ్, పుష్కర్ రామ్ మోహన్ రావులు నిర్మాతలుగా వున్నారు. తెలుగు అగ్ర నటుల్లో ఒకరైన నాగార్జున ఈ సినిమాలో ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ మొదలయ్యింది. ఈమధ్యనే 'యానిమల్' లో నటించి, సంచలనం సృష్టించి నేషనల్ క్రష్ గా పేరుగాంచిన రష్మిక మందన్న ఇందులో కథానాయిక. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది. ఇది దర్శకుడు శేఖర్ కమ్ముల కెరీర్ లో ఒక మైలురాయి గా నిలబడే సినిమా.



# చిరుకు పద్మవిభూషణ్ ప్రకటించే ఛాన్స్

సోషల్ మీడియాలో వార్తతో అభిమానుల్లో ఆనందం

మెగాస్టార్ చిరంజీవిని మరోసారి పద్మ పురస్కారం వరించనుందన్న ప్రచారం సాగుతోంది. పద్మ అవార్డుల్లో అత్యున్నత పురస్కారంతో ఆయన్ను సత్కరించాలని భారత ప్రభుత్వం సిద్ధం అయినట్లు సమాచారం.

చిరంజీవిని 2006లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు ఆయన చేసిన సేవలకు గాను, సినిమాలతో ప్రేక్షకులను కొన్నేళ్లుగా అలరిస్తున్న అందుకు గాను పద్మ పురస్కారంతో గౌరవించింది. ఇప్పుడు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి దేశంలో రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే... అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు. ప్రతి ఏడాది రిపబ్లిక్ డేకి ముందు రోజు పద్మ పురస్కారాలు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ప్రకటించబోయే పేర్లలో చిరంజీవి పేరు ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. కరోనా సమయంలో ప్రపంచమంతా స్తంభించింది. అన్ని రంగాల్లో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందుకు చిత్రసీమ ఏమీ అతీతం కాదు. ఆ కష్ట కాలంలో చిరంజీవి ముందడుగు వేశారు. ఇండస్ట్రీ ప్రముఖులను ఏకం చేసి పెద్దన్న పాత్ర పోషించారు. లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన సినీ కార్మికులకు, విలేకరులకు నిత్యావసర సరుకులు అందించారు. వ్యక్తిగతంగా కొంత మందికి ఆయన సాయం చేశారు. సకాలంలో ఆక్సిజన్ లభించక ఇబ్బందులు పడుతున్న సామాన్యుల కోసం ఆక్సిజన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు అంబులెన్స్ సర్వీసులు నడిపారు. ఈ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరిస్తున్నట్లు తెలిసింది. సోషల్ మీడియాలో ప్రచారం మెగా అభిమానులకు అమితానందం కలిగిస్తోంది. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణ తరానికి చెందిన హీరోలు రెండు, మూడు వందల సినిమాలు చేశారు. అయితే... ప్రస్తుతం, ఈ తరంలో తెలుగులో అత్యధిక సినిమాలు చేసిన అగ్ర హీరో చిరంజీవి అని చెప్పాలి.



